# ము చెవులెద్దు బుర్ర!



## శ్రీమతి భాగవతుల రాజేశ్వరి

"పల్లీ యింతకి పెళ్లవుతే బావుణ్ణే, అక్కా! చక్కా, అబ్బ; కాఫీ, ఉప్మా! ఎయ్యి...ఎన్నోటి? ఎంతో సరదాగా ఉంటూండేది!......పెళ్ళి మరో యిన్ని రోజులు దాకా చెయ్యకూడదూ? చక్కా—ఉణ్ణా?..." అంటూ—అంతకు ఎంరంరోజుల క్రితం జరిగిన నా స్నేహితురాలి పెళ్ళిని గురించి యేదేదో ఏకరవు పెడ్తున్నాడు నీలం, అన్నం ముందర కూర్చొని.

"తరువాత అవన్నీ వర్ణిద్దూగాని, ముందర తిండేదో పూర్తికాని......" అన్నా నేను చిన్న కోపంతో.

"మరి... నాకు నూనె కావాలి ఎవళ్ళూ వెయ్యరు."

"అలాగట్రా?......వీధులో తోవ పొయ్యే వాళ్ల నెవళ్ళేనాం పిల్చి వెయ్యమను—"

"పోనీ!......అక్కా, నూనె వెయ్యి సరా?"

"అలా దారికి రా—"

"ఒరే, భోజనం అవగానే ఆ పేనా? ఓగడియ పుస్తకం పట్టుకో వచ్చు—"

"అయితే, నువ్వే చెప్పు యే దేనా—"

"మాటల్లో పెంకితనంవే! కాని చదువు, సంధ్యా—"

"ఏం నాయనా? నాకేంవిటి రాదు?"

"ఏంవిటొచ్చును?"

"అన్నీను!......"

"పాము; దానికి గుణింతం చెప్పు—"

"ప, పకి దీర్ఘం విస్తే 'పాం'—అక్కా, అవును కాని పాంవుకి చెవులుంటాయే?"

"మధ్య నీ ప్రశ్నలు వెయ్యొద్దని యిరవైయ్యోసారి చెప్పడం, తెలిసిందా?...ముందర నా ప్రశ్నకి జవాబు చెప్పు."

"మా—క్కా—మ్మిస్తే ను—మారి గప్పాడుం; సాంవుకి చెవులుంటాయా?...పోనీ కాని, నీవి ఎందుకు గప్పులేనా?"

"ఏంవిటీ?"

"నీవి పాంవు చెవులేనా?"

నాకు పట్టరాని కోపం వచ్చింది, కాని ఏం చెయ్యాడం? ......మళ్లా; నీలం ఎందుకిలా ప్రశ్నలు వేస్తున్నాడు చెప్మా అనుకున్నా—ఏదో పూర్తి సంగతి కనుక్కొని మరీ కోప్పడొచ్చని కొంచెం శాంతించేను...... కాని యింతలోనే;

"నాన్నగారి వేం చెవులు? పాంవ్వే నా?" అనే మరో ప్రశ్న నీలం వేసేసరికి—నాకు కోపం, నవ్వు, ఆశ్చర్యం అన్నీ ఒక్కమారు కలిగేయి.

నీకు బుద్ధి లేదూ?...చదువు చెప్తూంటే యీ అసందర్భపు ప్రశ్న లేమిటి?...మనుష్యులకి పాము చెవు లేమిటి? నీ నెత్తి! పాము కసలు చెవు ల్లేవు తెలుసా?" అన్నా—! సరి, మరేముంది?......జపం విడిచి లొట్టల్లో పడ్డాది మా వ్యవహారం—చదువు, సంధ్యా లేకుండాని, వాదనకి ప్రారంభించేం.

"పోనీ, పాముకి చెవు ల్లేవు—అంచేత మనుష్యులకి పాముచెవు లుండవన్నావు; వొప్పుకున్నాను.—ఆవుకి చెవు లున్నాయికదా. అయితే ఆవు చెవులు మనిషి కుంటాయా?"

"ఆవు చెవులు మనిషి కెలా వస్తాయి, చెప్పు నీలం?" అని చాలా శాంతంగా అడిగే నిక మరి కోపించి లాభం లేదని.

"పోనీ వాటి చెవులు రాకపోతే బుర్ర లొస్తాయా?"

"ఇదుగో చూడు నీలం; కొంచెం కంఠంమీద తెలివుంచుకు మాటాడు—"

"మరి నువ్వే అన్నావు ఎప్పుడోమారు, మనుష్యుల కివన్నీ ఉంటాయని?"

"ఎప్పుడో చెప్పు; కొంచెం—"అన్నా ఆశ్చర్యంవేసి.

"ఓమారు నువ్వు అమ్మ, మనింటికొచ్చి అవ్వగారికి పాము చెవులని చెప్పలేదూ?......మరి...మాటాడితే నాది ఎద్దు బుర్రంటావ్?......మరిచిపోయేను, అన్నట్టు ......నాది మట్టి బుద్ధంటావు కదా. బుద్ధి అంటే చెయ్యిలాగా, బుర్రలాగా......ఎలాగుంటుంది? మరి అది ఎక్కడుంటుంది?"

"బుద్ధి చెయ్యిలాగే ఉంటుంది, అది బుర్రలో ఉంటుంది—"

"అయ్యో!...చక్కా, అదీ పైనుంటే దాంతోగుండా అన్నం తినొచ్చునా!"

"నోరుమాత్రం ఒక్కటి చాల్దుండా?"

"అవు నవును!......ఇన్ని నోళ్లు, యిన్ని చేతులు ఉంటే బాగుణ్ణు!" అంటూ రెండు చేతులూ రెండు పక్కలకీ చాచేడు నీలం!

"చాలును చదువు—రెండు కొట్టేరు, బడికి దయచెయ్యి" అన్నాను. సరి అవేళ నీలం చదువు!


ముందు డబ్బును మనియార్డరు ద్వారా పంపువారికి తపాలా ప్యాకింగ్ చార్జి లుచితము.




# హస్త శాస్త్రము

విశదముగా తెలియఁగల 300 చిత్రములతోఁ గూడి స్త్రీ బాలురకు సైతము చదువుటకు కనుకూలించు తేట తెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీ గ్రంథముచేత ఆయుస్సు, వివాహ లాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము, సంతానము, లౌకిక సుఖము, సామ్రాజ్యము, శక్తి, ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేక విషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను విధ ప్రేరణయును, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గు సాధనంబు లన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పంబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పకవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్ప సాహసింతురనుటకు నెంతయు సందియంబు లేదు.

దీని వెల రూ. 2. (తపాలా ఖర్చులు ప్రత్యేకము)

ఓరియంటల్ బుక్కు డిపో, మద్రాసు.